Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143




Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 268 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :268 | గురువారం 25 సెప్టెంబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4



## భారీగా మావోయిస్టుల లొంగుబాటు

- ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ ఎదుట లొంగిపోయిన 71 మంది మావోయిస్టులు
- వీరిలో 50 మంది పురుషులు, 21 మంది మహిళలు
- అందులో 30 మందిపై రూ.64 లక్షల రివార్డు




## ప్రయాణం... భారమే

- అమెరికా వద్దంటోంది..
- ఐదు దేశాలు... రా రమ్మంటున్నాయ్
- హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఏకంగా లక్ష డాలర్లు (సుమారు 88 లక్షల రూపాయలు) ఫీజుగా చెల్లించాలన్న నిబంధన ఇప్పుడు పెను సవాలు



## ఉద్యోగులకు భారతీయ రైల్వే గుడ్‌న్యూస్

- 78 రోజుల బోనస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం..!
- 10.91లక్షల మంది ఉద్యోగులకు రూ.1865.68 కోట్ల బోనస్
- బీహార్‌లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

## ఆంధ్రప్రదేశ్ దేశానికి
# అన్నపూర్ణలాంటిది

- విజయవాడ పర్యటన.. నా జీవితంలో మరిచిపోలేను
- ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది
- విజయవాడ హాట్ సిటీ.. కూల్ పీపుల్
- ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి
- చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది.
- దసరా ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్" అని ఉపరాష్ట్రపతి అన్నారు



## మత్స్యకారులతో త్వరలో సమావేశం

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుంది
- ఆ క్రమంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తా
- మత్స్యకారుల సంక్షేమం కోసం తాము ప్రాధాన్యమిస్తా
- ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయి
- అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం తానే స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో సమావేశమై.. అన్ని సమస్యలను వారితో సమగ్రంగా చర్చిస్తా

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆ క్రమంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. మత్స్యకారుల సంక్షేమం - మిగతా3లో



- తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తాం
- నేటికీ ఈ దేశంలో అత్యంత వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనారిటీలవారు ఉన్నారు
- వారిలోని అర్హులైనవారికి అన్నింటా భాగస్వామ్యం లభించడం లేదు.. దేశం అంతటా ఇలానే ఉంది.
- తాము కుల గణన నిర్వహించి, ఈ దేశంలో దళితులు, అత్యంత వెనుకబడిన తరగతుల నిజమైన జనాభాను చూపించాలనుకుంటున్నాం

## బీహార్‌లో విజయానికి.. రాహుల్ 10 పాయింట్ల ప్రణాళిక

### అమరావతిలో వైకాపా కుట్రలతో
# జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నాం

- అమరావతిలో సీఆర్డీఏ నుంచి 21 పనులు, ఏడీసీ నుంచి 64 పనులు
- వైకాపా ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసి మూడు ముక్కలాట ఆడింది
- దీంతో అమరావతిలో అడవిలా పెరిగిన చెట్లను తొలగించేందుకు రూ.30 కోట్లు ఖర్చు పెట్టాల్సి వచ్చింది
- రాజధానిలో ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జీల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి
- గతంలో పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లు ఇప్పుడు ముందుకు రాలేదు. మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చింది.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాజధాని నిర్మాణ పనుల్లో ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శాసనభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమరావతిలో సీఆర్డీఏ నుంచి 21 పనులు, ఏడీసీ నుంచి 64 పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసి మూడు ముక్కలాట ఆడిందని.. దీంతో అమరావతిలో అడవిలా పెరిగిన చెట్లను - మిగతా3లో





## నాలుగు రాజ్యసభ స్థానాలు.. మూడు వేర్వేరు ఎన్నికలు!

- జమ్ముకశ్మీర్‌లో చాలాకాలం నుంచి ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు
- దాదాపు నాలుగేళ్లుగా నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ
- వీటితోపాటు పంజాబ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి కూడా ఎన్నికలు
- జమ్ముకశ్మీర్‌లో ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు మూడు వేర్వేరు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడి

## గ్రూప్-1 నియామకాలకు
# లైన్ క్లియర్



- నియామకాలు జరుపుకోవచ్చు
- గ్రూప్-1 ర్యాంకర్లకు గుడ్‌న్యూస్..
- తెలంగాణ హైకోర్టులో టీజీపీఎస్సీకి భారీ ఊరట
- అయితే ఆ నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని రిక్రూట్‌మెంట్ బోర్డుకు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం
- టీజీపీఎస్సీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై తదుపరి విచారణను వచ్చే నెలకి వాయిదా
- గ్రూప్-1 మెయిన్స్ ర్యాంకింగ్‌లో అవకతవకలు జరిగాయన్న అభ్యంతరాల నడుమ దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు..

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

గ్రూప్-1 మెయిన్స్ విషయంలో టీజీపీఎస్సీకి తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ర్యాంకులను రద్దు చేస్తూ.. మెయిన్స్ పేపర్లను మళ్లీ దిద్దాలన్న సింగిల్ బెంచ్ తీర్పును బుధవారం డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. దీంతో గ్రూప్-1 నియామకాలకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట ఇస్తూ నియామకాలు జరుపుకోవచ్చని.. అయితే ఆ నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని రిక్రూట్‌మెంట్ బోర్డుకు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. టీజీపీఎస్సీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై తదుపరి విచారణను వచ్చే నెలకి వాయిదా వేసింది. గ్రూప్-1 మెయిన్స్ ర్యాంకింగ్‌లో అవకతవకలు జరిగాయన్న అభ్యంతరాల నడుమ దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు.. ఆ ర్యాంకులను రద్దు చేస్తూ ఈ నెల 9వ తేదీన సంచలన తీర్పు ఇచ్చింది. తిరిగి రీవాల్యుయేషన్ నిర్వహించాలని, - మిగతా3లో

## పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**
శ్రీకాళహస్తిపట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ109వ పోలింగ్ బూత్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని సేవ పక్షోత్సవాలలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలో బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో బుధవారం పారిశుద్ధ్య మహిళ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ ప్రతీరోజూ ఉదయం నుండి రాత్రివరకు చెత్తతో, దుమ్ముతో పోరాడుతూ పట్టణ ప్రజలకు పరిశుభ్ర వాతావరణాన్ని అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు నిజమైన అజ్ఞాత హీరోలు. మోడీ చెప్పిన స్వచ్ఛ భారత్ స్వప్నం ఈ కార్మికుల కృషితోనే సాకారం అవుతోంది. అందుకే మోడీ జన్మదిన వేడుకలు వారిని గౌరవించే విధంగా జరపడం మాకు గర్వకారణం అని పేర్కొన్నారు. అలాగే మోడీ నాయకత్వంలో దేశం ప్రతి రంగంలో వేగంగా అభివృద్ధి సాధిస్తోందని అన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతే దేశ ప్రగతికి సోపానాలుగా నిలుస్తాయన్నారు. పారిశుద్ధ్యకార్మికులను అభినం దించారు. ప్రధాని నరేంద్రమోదీ నూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవించాల ని,ఇదే తరహా అభివృద్ధి పాలన కొనసాగించాలని పారిశుధ్య కార్మికులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంద్రిగఉమా, పోలింగ్ బూత్ అధ్యక్షులు ప్రియాంక, లత, జ్యోతి, అరుణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు
## రాహుల్ జన్మదిన వేడుకలు



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**
ప్రభుత్వవిప్ గంగాధర్ నెల్లూరునియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు డాక్టర్ రాహుల్ జన్మదిన వేడుకలను ఎస్ ఆర్ పురం మండలం ఆరిమాని గంగమ్మ గుడి వద్ద మండల పార్టీ అధ్యక్షుడు గంధ మనేని జయశంకర్ నాయుడు సింగల్ విండోఅధ్యక్షులు నిరంజన్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆరిమాని గంగమ్మ గుడి వద్ద ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు డాక్టర్ రాహుల్ జన్మదిన సందర్భంగా ఆరిమానీ గంగమ్మకు ప్రత్యేకపూజలు నిర్వ హించారు. అనంతరం గంగమ్మ గుడివద్ద కేక్ కట్ చేసి టపాకాయలు పేలుస్తూ బ్యాండ్ వాయి ద్యాలు నడుమ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ నిర్వాహకులు జలం ధర్ నాయుడు హిమాచల పతి రెడ్డి, సిద్దయ్య శెట్టి,మాజీ ఎంపిటిసి వెంకట రమణ, నియోజక వర్గం ఎస్సీసెల్ కార్యదర్శి కుమార్,పుల్లూరు బాబు,మాజీ సర్పంచ్ కుప్పయ్య,జీవన్ రెడ్డి, దొర స్వామి నాయుడు, శ్రీహరి రెడ్డి, ములూరు చెరువు ఆయకట్టు చైర్మన్ ఉమాపతి రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, మాజీ సర్పంచ్ మనీ, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఢిల్లీ లోకయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**
మండలంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలునాటారు. చౌడేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యార్థులు అధ్యాపకులు, ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి శుభ్రత పరిశుభ్రత కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యువతను విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలోనూ సాంఘిక సంక్షేమం అనే ఆలోచన పెరగాలని నిస్వార్థ సేవ గ్రామీణ అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ పరిసరాల పరిశుభ్రత మొదలైన సంక్షేమ కార్యక్ర మాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో, అధ్యాపకులు సుబ్రహ్మణ్యం, ఎన్ఎస్ ఎస్ కోఆర్డినేటర్ జి.బాలాజీ, ఎం రవికుమార్, ఆదినారాయణరెడ్డి, సురేష్‌బాబు, నౌషాద్ ఖాన్, శాంతమ్మ, రాజేశ్వరి, పోల్ రెడ్డి, నాగార్జున రెడ్డి, భాష, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## పార్వతీదేవి అలంకరణలో బోయకొండ గంగమ్మ



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**
మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కోరిన కోరికలు తీర్చేకల్పవల్లి శక్తిస్వరూపిణి బోయ కొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు పార్వతీదేవిగా కొలువు తీరారు. ఉదయాన్నే వేదపండితులు అర్చకులు ఆధ్వర్యం లో అమ్మవారిని పార్వతీదేవిగా అలంకరించారు. ఈకార్యక్రమానికి తిరుపతికి చెందిన వేణు గోపాల్ రెడ్డి, సుగుణ, సోమల రామచంద్రయ్య, కృష్ణవేణి, బెంగళూరు ప్రసాద్, చిక్కబల్లాపూర్ మమత, రాఘవేంద్ర, కడప రామాపురం చంద్రశేఖర్‌రెడ్డి, దుర్గ, బోయకొండ జిఆర్ ఎస్ రమణ, కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. వారందరూ యోగశాలలో పలు హోమాలలో పాల్గొన్నారు. ఈవో ఉపకమిషనర్ ఏకాంబరం అమ్మవారి ప్రతిమ తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అధికార అర్చక సిబ్బంది సేవలందించారు.

# దళితుల నివాస షెడ్డును కూల్చడం దుర్మార్గం.

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,సెప్టెంబర్ 2:**
గంగవరం మండలం కల్లుపల్లి పంచాయితీ బూడిదపల్లి గ్రామంలో ఓ దళిత కుటుంబం నివాసముంటున్న షెడ్డును కూల్చడం దుర్మార్గమైన చర్య అని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం, యువజన నాయకులు సోమరాజు, మహిళా నాయకులు రత్నమ్మ, సరస్వతి, జగదీశ్వరి అన్నారు. అందులో భాగంగా మంగళవారం పలమనేర్ పట్టణంలో మానవ హక్కుల కార్యాలయంలో కార్యదర్శి మణి అధ్యక్ష తన జరిగిన సంఘటనపై అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ బూడిద పల్లి గ్రామం వద్ద అగ్ర కుల, పెత్తందారులు సుమారు 16 ఎకరాల వరకు ప్రభుత్వ భూమితో పాటు దళితులకు కేటాయిం చిన స్మశాన భూమిని సైతం ఆక్రమించు కున్న వారిపై ఏమాత్రం చర్యలు తీసుకోకుండా దళితకుటుంబంపై ఎందుకు అధి కారులు దుర్మార్గమైన చర్యకు పాల్పడ్డారని నిలదీశారు. అదే స్థలాన్ని అగ్రకులాలు వారు ఆక్రమించుకొని ఉంటే దళితులకు కావాల్సినప్పుడు అధికారులు వారి వద్ద నుండి తీసిచ్చే సామర్థ్యం ఉందా అని మండిపడ్డారు. దళితుల షెడ్డు కూల్చివేత వ్యవహారం స్థానిక ఎమ్మెల్యేకు సన్నిహిత ముగా ఉన్న అధికారి కనుసన్నుల్లోనే జరి గిందని ప్రజాభిప్రాయం మేరకు అనుమానం వ్యక్తం చేశారు. ఆ అధికారిపైన ప్రజలు గతంలో ఎన్నో ఆరోపణలు చేసి ఎమ్మెల్యేకు చెడ్డ పేరు తెచ్చారని అప్పట్లో ప్రజలు పెద్ద ఎత్తున విమర్శలు చేశారని గుర్తు చేశారు. ఒక సెంటు నేల



కోసం దళిత కుటుంబాన్ని అవమానం చేసి ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించిన మండల తహసీల్దార్,పోలీస్ అధికారులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సేవకులుగా సేవ చేయాలనే సంకల్పముతో వచ్చే అధికారులు వ్యవహారం చూస్తుంటే అక్రమార్కులను వదిలి పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ప్రయోగిం చినట్లుగా ఉందని అభివర్ణించారు. బాధిత కుటుంబానికి ప్రత్యామ్నాయంగ స్థలం కేటాయించి, రక్షణ కల్పించాలని, ఇన్ని సంవత్సరాలుగా ఆ స్థలం కోసం దళిత కుటుంబాన్ని క్షభకు గురిచేసి, మహిళ ఆత్మహత్యాయత్నానికి కారుకులైన అగ్ర కుల పెత్తందారులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శివ, నారాయణ శెట్టి, సుమతి, వాణి, నాగ వేణి, చిన్నా, శాంతమ్మ, సూర శ్రీనివాసులు, ఇతరులు పాల్గొన్నారు.

## ఉప వైద్య కేంద్రానికి వైద్య ఉపయోగకర వస్తువులు విరాళం

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**



మండలంలోని పంచాయతీ కేంద్రం అయినా పరికిదొనలో గల ఉపఆరోగ్య కేంద్రానికి దాత వైద్య ఉపయోగకర వస్తువులను అందించారు. ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని మోనాకు దాతలు నుంజర్లపల్లికి చెందిన ప్రభాకర్ నాయుడు, నగేష్ నాయుడులు వ్యాక్సిన్లు భద్రపరుచుకునేందుకు రిఫ్రిజిరేటర్ అదే విధంగా పలు వైద్య పరికరాలను అందించారు. దాతలను తెలుగుదేశంపార్టీ నాయకుడు వేలూరు సుబ్రహ్మణ్యం, చంగల్ రాయుడు, తదితరులు పూలవలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవిగా వైష్ణవి అమ్మవారు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**
చౌడేపల్లిమండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీవైష్ణవిదేవి ఆలయంలో దసరాన వరాత్రులలో భాగంగా మూడవరోజు అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన వైష్ణవి దేవి ఉదయమే ఆలయ అర్చకురాలు శ్రావణి అమ్మవారికి పంచామృత అభిషేకం చేశారు. అనంతరం రంగురంగు పూలతో అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. దర్శనమిచ్చారు తిరుపతి పుంగనూరు చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. బుధ వారం రోజు ఉబయదారులుగా తిరుపతికి చెందిన హనుమంత ప్రసాద్, ధర్మపత్ని భారతీ, కదిరేపల్లికి చెందిన జయకుమార్, ధర్మపత్ని మంజులగా వ్యవహరించారు. హనుమంత ప్రసాద్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

### పౌష్టికాహారంతో కూడిన పోషకాహారం తీసుకుంటే
## ఎటువంటి రోగాలు దరిచేరవు
### పులిచెర్లలో 8వ రాష్ట్రీయ పోషణ మహోత్సవం..



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**
ప్రతిగర్భిణీలకు ప్రభుత్వంఅందించే పౌష్టి కాహారాన్ని పొందుతూ ఆరోగ్యవంత మైన బిడ్డకు జన్మనివ్వాలని ఐసిడిఎస్ సిడిపిఓ వాణిశ్రీ దేవి అన్నారు. పులిచెర్ల మండలం పులిచెర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పులిచెర్ల పిహెచ్‌సిలో ఎనిమిదవ రాష్ట్రయ పోషక మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ మాట్లాడుతూ... పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరి చెరవని, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పిల్ల లేదు కదా శారీరక మానసిక వికాసం కోసం అంగన్వాడీ కేంద్రంలో చేర్చాలన్నారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శిశువులు జననంకోసం గర్భవతులు ప్రతిరోజు మంచి పౌష్టికారం తీసుకోవాలన్నారు. పౌష్టికాహారాన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల రక్తహీనత పౌష్టి కాహారంలోపాన్ని నివారించవచ్చునని అన్నారు. వ్యాధులకు దూరంగా ఉంచవచ్చని అన్నారు. గర్భవతులు, బాలింతలకు పౌష్టికారంతో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేంద్రనాథ్ రెడ్డి,సర్పంచ్ రాణి, ఐసి డిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు మొబినా, సుజాత, సరళ, పార్వతి,మాధవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విశేష అలంకారంలో
## అన్నపూర్ణ దేవి అమ్మవారు



**కల్లూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 24:**
పులిచెర్ల మండలం కాశీ విశ్వేశ్వర ఆలయంలో శరన్నవ రాత్రి మూడవరోజు బుధవారం అన్న పూర్ణ దేవి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయంలో అమ్మవారికి అర్చనలు, పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి గావించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దారులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

### దళితుల స్మశానాన్ని ఆక్రమించుకున్న వ్యక్తిపై
## చర్యలు తీసుకోవాలని ధర్నా



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,సెప్టెంబర్ 24:**
బైరెడ్డిపల్లిమండలం పెద్ద చల్లారగుంట గ్రామంవద్ద దళితులస్మశానాన్ని ఆక్రమించుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం పలమనేర్ ఆర్డిఓ కార్యాలయం ముందు జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసంస్థ జిల్లా అధ్యక్షులు డివి మునిరత్నం, కార్యదర్శి మణి, జిల్లా యువజన నాయకులు సోమరాజు, మహిళ నాయకురాలు సరస్వతి మాట్లాడుతూ గత 60 సంవత్సరాలు మునుపు పెద్ద చల్లారి గుట్ట దళితులకు ఊరు సమీపంలో ఎకరా 1.25 సెంట్లు భూమిని స్మశాన కోసం కేటాయించారని తెలిపారు. అప్పటినుండి దళితులు చనిపోతే ఆ స్థలంలోని దహన క్రియలు చేసుకునే వారిని పేర్కొన్నారు. ఆ స్మశానస్థలం పక్కలోనే పెద్దాపురం గ్రామానికిచెందిన నాగరాజు భూమి ఉండడంతో తన భూమితో పాటు స్మశాన భూమిని ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో స్థలాన్ని తన భూమిలోకి కలుపుకొని సాగు చేసుకుంటున్నాడని వివరించారు. ఆ విషయాన్ని అతన్ని అడిగే ధైర్యం లేక దళితులు సైలెంట్‌గా ఉండిపోయారని పేర్కొన్నారు. గుర్రం సుబ్రమణ్యం మాట్లాడుతూ స్మశాన స్థలం ఆక్రమణకు గురి అయ్యిందని తెలుసుకు న్న దళితులు మండల తాసిల్దార్ కు పలు మార్లు విన్నవించిన ఫలితం లేదన్నారు. అనంతరం ఆర్డిఓ భవానికి వినతి పత్రం అందించి, స్మశాన స్థలాన్ని సర్వే చేసి సరిహద్దులు చూపించే విధంగా రెవెన్యూ అధికారులు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ శెట్టి, శివ, వాణి, శాంతమ్మ, మనోహర్, రాజా, చిన్న, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, సూర శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.వి.ఎం.రాహుల్ జన్మదిన వేడుకలు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**
వెదురుకుప్పం మండల కేంద్రంలో వెదురుకుప్పం టిడిపి ఇన్చార్జి మాజీ మండలఅధ్యక్షులు మోహన్ మురళి ఆధ్వర్యంలో వెదురుకుప్పం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డా.వి.ఎం.థామస్ కుమారుడు యువతరానికి ఆదర్శం,రేపటితరాలకు ఆశాకిరణం, యువకెరటం డా.వి.ఎం.రాహుల్ బాబుకి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి,సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి కేక్ కట్ చేసి రాహుల్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యధికారులు డాక్టర్‌హరిప్రియ, సుబ్రహ్మణ్యంలు అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మతుకువారి పల్లె సచివాలయం పరిధిలో చల్లావారి పల్లె గ్రామపంచాయతినందు చిట్టారెడ్డిపేటలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు కిషోర బాలికలకు షుగర్, బిపి, క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించడానికి రక్తహీనత క్షయ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆరోగ్యవంతమైన మహిళలు శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమ్ములు, వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది

# కాంగ్రెస్ పార్టీ తీరు

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది కాంగ్రెస్ పార్టీ తీరు అని హరీశ్‌రావు విమర్శించారు. కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారు.

**రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా?**

రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా? కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**పూటకో మాట మాట్లాడి పరువు తీసుకుంటున్నరు..**

మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18.06.2025 నాడు ఏమన్నడు కృష్ణా బేసిన్ మీద 500 టిఎంసీలకు బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇవ్వండి, ఆ తర్వాత ఏ ప్రాజెక్టులైన కట్టుకోండి అన్నడు. మొన్న సెప్టెంబర్ 13న జరిగిన నీటి పారుదల శాఖ సమీక్షలో ఇదే ముఖ్యమంత్రి ఏమంటడు.. కృష్ణా జలాల్లో 904 టీఎంసీల వాటా సాధించి తీరాలె అంటడు. ఉత్తం ఏమో 763 టిఎంసీల రైట్ షేర్ అంటడు, ముఖ్యమంత్రి ఏమో ఓ సారి 500 టీఎంసీ అంటడు. ఓసారి 904 టీఎంసీలు అంటడు. పూటకో మాట మాట్లాడి పరువు తీసుకుంటున్నరు. వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారు అని హరీశ్‌రావు నిలదీశారు.

**నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు కేసీఆర్..**

కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు.. డబ్బా కొడుతున్నడు ఉత్తం. అదనపు టిఓఆర్ ప్రకారం, మేము కృష్ణా జలాల్లో మొత్తం 935 టీఎంసీల వాటా సాధించేందుకు గ్రౌండ్ తయారు చేసినం. 811 టీఎంసీలు, 195 సర్ ప్లస్ వాటర్ షేర్, 45 టీఎంసీల పోలవరం వాటర్. ఇప్పుడు వీళ్లు ఏం అంటున్నరు 904 టీఎంసీలే మా న్యాయమైన వాటా అంటున్నరు. ఒక బాధ్యత లేదు, రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. ఉత్తం ఏమంటారు.. 512:299 నీటి వాటాను బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చిందట. చారిత్రక అన్యాయాన్ని సరి చేస్తున్నరట. ఛీ నోరు తెరిస్తే పచ్చి అబద్దాలు. ముఖ్యమంత్రి అంతే, నీళ్ల మంత్రి కూడా అంతే. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు.

**తెలంగాణకు తీరని చారిత్రక ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ**

కృష్ణాలో 299:512 వాటా ఇచ్చి, తెలంగాణకు తీరని చారిత్రక ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ. 18.10.2013 నాడు ఉమ్మడి ఏపీ జస్టిస్ శ్రీ కృష్ణ కమిటీకి రిపోర్టు ఇచ్చింది. ఇదే రిపోర్టును శాసనసభలోనూ పెట్టారు. తెలంగాణకు కృష్ణాలో 299, ఏపీకి 512 ఇచ్చినం అని అందులో క్లియర్‌గా ఉంటుంది. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హక్కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**299ని మేం ఒప్పుకోలేదు..**

తెలంగాణ పట్ల మా చిత్తశుద్ధికి, నిజాయితీకి నిదర్శనం ఇది. 299ని మేం ఒప్పుకోలేదు. ట్రిబ్యునల్ వేయడంలో ఆలస్యం అవుతుందని మొదటి అపెక్స్ కౌన్సిల్ 2016లో చెప్పినం. రెండో అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లో అడిగితే షకావత్ సుప్రీం కోర్టులో కేసు వాపస్ తీసుకోవాలని చెప్పిండు. అప్పుడు కేసు విత్ డ్రా చేసుకొని, సెక్షన్ 3ని సాధించింది బిఆర్ఎస్. మేం 299 శాశ్వత ఒప్పందం చేసుకుంటే, సెక్షన్ 3 ఎందుకు అడిగాము, అపెక్స్ కౌన్సిల్ ఎందుకు పోయాము, ఎందుకు సుప్రీంకు పోయాము? సెక్షన్ 3పై తెలంగాణ వాదనలు ముగింపు దశలో ఉన్నాయి. ఇలాంటి సమయంలో అవగాహన లేకుండా, పిచ్చి పిచ్చిగా మాట్లాడితే తీర్పును ప్రభావితం చేయవా? 17.2.2025 నాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న అగ్రిమెంట్ లో ఏముంది. అదే తాత్కాలిక ఒప్పందం వీళ్లు కూడా చేసుకున్నరు. దీని గురించి ఏమంటరు ఉత్తం? అందులో ఏముంది ఫైనల్ అవార్డు వచ్చే దాక 50:50 చేసుకుందామని మీ సెక్రెటరీ రాసిండు. అదే డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ 28 లెటర్లు రాసి అడిగింది. 299 మేము ఒప్పుకోము అని ఎంత ప్రయత్నం చేసినం. పోరాడినం. ఇన్ని చెప్పాక కూడా 299 కు బిఆర్ఎస్ ఒప్పుకున్నది అని దుష్ప్రచారం చేసే వాళ్లను ఏమనాలో.. వాళ్లే చెప్పాలె అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి**

సమక్క సాగర్‌పై డబ్బా ప్రచారం.. సమ్మక్క సారక్క బ్యారేజ్‌కు మంత్రి ఉత్తమ్ అనుమతులు సాధించినట్టు చెప్పుకుంటున్నడు. కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి. ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీఎంసీ ల సామర్థ్యంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిండు. 83 మీటర్లకు డీపీఆర్ పంపినం. అన్ని డైరెక్టరేట్ల నుంచి అన్ని రకాల అనుమతులు సాధించినం. బ్యారేజీ కట్టినం. నీటిని కూడా లిఫ్ట్ చేసుకుంటున్నం. కాంగ్రెస్ వచ్చాక ఓ అండ్ ఎం డబ్బులు ఇవ్వక దేవాదులకు నీళ్లు లిఫ్ట్ చేయకపోతే, బిఆర్ఎస్ నిలదీసింది కూడా. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఒక్క ఎన్‌వోసీ మినహా అన్ని అనుమతులు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయి. ప్రాజెక్టులకు అనుమతులు ఆపడంలో ఆరితేరిన కాంగ్రెస్ పార్టీ సమ్మక్క సాగర్ విషయంలోనూ అదే చేసింది. 2023 ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎన్‌వోసీ రాకుండా చేసారు అని హరీశ్‌రావు తెలిపారు.

**నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు**

ఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి, 50 ఎకరాలకు ఎన్‌వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు బిల్డప్ ఇస్తున్నరు. 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలి. సమ్మక సాగర్ విషయంలో కాంగ్రెస్ చేసిందేం లేదు. అంతా డంబాచారం, డబ్బా ప్రచారం. ఆల్మట్టి హైట్ పెంపుపై ఎందుకు మౌనం.. తెలంగాణ కాంగ్రెస్, కర్ణాటక కాంగ్రెస్ కలిసి చేస్తున్న ద్రోహం ఇది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి, బిహార్‌కు వెళ్లి రాజకీయాలు చేస్తున్నడు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదు. కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేవా? జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలి. కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? బనకచర్ల రూపంలో కృష్ణా నీళ్లను ఏపీ కొల్లగొడితే మౌనం. ఇప్పుడు కర్ణాటక కొల్లగొడుతుంటే మౌనం. తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఈ నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే నువ్వు చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు వైసీపీ దూరం

**విజయవాడ :** ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభం అయింది. మరో మూడు నెలల్లో స్థానిక సంస్థల ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ముందుగా మున్సిపల్ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తోంది. తరువాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని చూస్తోంది. చివరిగా ప్రాదేశిక ఎన్నికలు పూర్తి చేయాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయం తీసుకుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు వెళ్లకుండా ఎన్నికల సంఘం ఈ నిర్ణయానికి రాదు. మరోవైపు మంత్రి నారా లోకేష్ సైతం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. కూటమి పార్టీల ఎమ్మెల్యేలు సొంత నియోజకవర్గాల్లో సమీక్షలు జరిపి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు ఇస్తున్నారు. దీంతో ఎట్టి పరిస్థితుల్లో వచ్చే మార్చిలోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తవుతాయని ఒక అంచనా ఉంది. అయితే ప్రతిపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రం ఎటువంటి కదలిక లేదు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసలు ఉద్దేశం ఏంటి అనేది తెలియడం లేదు.మొన్నటికి మొన్న పులివెందులతో పాటు ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలు జరిగాయి. పులివెందులలో అయితే కనీసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు రాలేదు. వాస్తవం చెప్పాలంటే ఉప ఎన్నికల తో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటాయి. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో 2021లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. మున్సిపల్ ఎన్నికల సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని అప్పటి టిడిపి



ఆరోపించింది. అందుకే అటు తరువాత వచ్చిన ప్రాదేశిక ఎన్నికలను బహిష్కరించింది. ముందుగా పంచాయితీ సర్పంచ్ ఎన్నికలు జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా గెలుచుకుంది. అదే ఊపుతో మున్సిపల్ ఎన్నికలను కొనసాగించింది. అప్పట్లో ఉన్న వాలంటరీలతో పాటు సచివాలయ వ్యవస్థను సద్వినియోగం చేసుకుంది. వ్యవస్థలన్నీ తన చెప్పు చేతల్లో పెట్టుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో విజయం సాధించిందని టిడిపి ఆరోపించింది. అందుకే ప్రాదేశిక ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది.అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ముందుకు అడుగు వేస్తోంది. కానీ ఇప్పటికీ పార్టీ నాయకులు యాక్టివ్ కాలేదు. స్థానిక నేతలు పెద్దగా క్రియాశీలకంగా లేరు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి విముఖత చూపుతున్నారు. అనవసరంగా పోటీకి దిగి చేతులు కాల్చుకోవడం కంటే దూరంగా ఉండడమే మంచిదన్న నిర్ణయానికి వస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సైతం కేంద్ర బలగాల పరిధిలో ఎన్నికలు జరగాలని ప్రకటనలు చేస్తోంది. అప్పుడే ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తారని చెబుతోంది. అయితే కేంద్ర బలగాలు లేకపోతే మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బహిష్కరించే ఉద్దేశం కనిపిస్తోంది. అయితే ఏపీలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దీనిపై ఒక ప్రకటన చేసే పరిస్థితి అయితే మాత్రం కనిపిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## మత్స్యకారులతో త్వరలో సమావేశం

-మొదటిపేజీ తరువాయి

కోసం తాము ప్రాధాన్యమిస్తామన్నారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం తానే స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో సమావేశమై.. అన్ని సమస్యలను వారితో సమగ్రంగా చర్చిస్తానని పేర్కొన్నారు. అయితే వారికి సంబంధించి అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యలను ఇప్పటికే గుర్తించామన్నారు. ప్రస్తుత పరిస్థితుల కారణంగా.. మత్స్యకారుల కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో.. తాను అర్థం చేసుకోగలనని వివరించారు. వీరి సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు, మత్స్యకారుల ప్రతినిధులు, స్థానిక నాయకులతో కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. అయితే ప్రస్తుతం తాను అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాలేక పోతున్నానన్నారు. ఆ క్రమంలో మత్స్యకారుల సమస్యలపై తాను నేరుగా చర్చించలేక పోతున్నానని వివరించారు. కానీ వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులతో చర్చిస్తున్నామన్నారు. మత్స్యకారులు.. ప్రస్తావిస్తున్న ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని వాటి పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు ఆయన చెప్పారు. అలాగే కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీస్, రెవెన్యూ ఉన్నతాధికారులతోపాటు కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఒక కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. అందులో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని కూడా నిర్ణయించామని తెలిపారు. సమస్యల పరిష్కారంతోపాటు జీవనోపాధిలో మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ దృష్టి పెడుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా నష్ట పరిహారం మదింపుపై సైతం ఈ కమిటీ చర్చిస్తుందన్నారు. ఈ కమిటీ మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫార్సులతో కూడిన నివేదికను సిద్ధం చేస్తుందని వివరించారు. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామన్నారు. మరణించిన 18 మంది మత్స్యకారులకు సంబంధించి.. వారి కుటుంబాలకు చెల్లించాల్సిన బీమా మొత్తం చెల్లింపు, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ వద్ద దెబ్బ తిన్న పడవలకు నష్ట పరిహారం చెల్లింపు అంశాలపై అధికారులతో చర్చించానని చెప్పారు. అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించానని పేర్కొ న్నారు. ఇక మచిలీపట్నం, అంతర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులకు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఇప్పటికే స్పష్టం చేశానని వివరించారు. ఈ అంశాలపై కమిటీ నివేదిక కోసం ఎదురు చూడకుండా ప్రాధాన్యంతో పరిష్కరించాలని వారికి సూచించినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ ద్వారా బుధవారం వెల్లడించారు. ప్రస్తుతం ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో కొద్ది రోజులు విశ్రాంతి అవసరమంటూ ఆయనకు వైద్యుల సూచించారు. దీంతో ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాలేదు. ఆ క్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ ద్వారా మత్స్యకారుల సమస్యలపై స్పందించారు.

## అమరావతిలో వైకాపా కుట్రలతో జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

తొలగించేందుకు రూ.30 కోట్లు ఖర్చు పెట్టాల్సి వచ్చిందన్నారు. రాజధానిలో ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జీల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. మార్చి 31 నాటికి 3,500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 2019కి ముందు పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు. పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్ల విషయంలో తేడా ఎందుకు చూపుతోందని అడిగారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపును పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.

“అమరావతిలో వైకాపా కుట్రల వల్ల జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నాం. గతంలో పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లు ఇప్పుడు ముందుకు రాలేదు. మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చింది. హడ్కో, ప్రపంచ బ్యాంకు ద్వారా రాజధాని నిర్మాణానికి రుణాలు తీసుకున్నాం. పనులు ప్రణాళికబద్ధంగా జరుగుతున్నాయి. పనులు పూర్తయ్యాక ప్రధానిని పిలిచి ప్రారంభోత్సవం చేస్తాం. ఆమదాలవలసలో అమృత్-2లో భాగంగా అక్రమాలు జరిగింది నిజమే. కట్ట నిర్మాణ పనులతో పాటు మరికొన్నింటి విషయంలో నిధుల దుర్వినియోగం జరిగింది. కమిటీ నివేదిక వచ్చింది.. దాని ప్రకారం చర్యలు తీసుకుంటాం.” అని నారాయణ తెలిపారు

## ఏడుగురు సంతకాలు పెట్టేస్తున్నారే

**విజయవాడ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు డబుల్ గేమ్ ఆడుతున్నారా? అధినేతకు ఒప్పించుకోలేక సతమతమవుతున్నారా? శాసనసభకు హాజరవుతున్నారా? హాజరైతే సభలో ఎందుకు కనిపించరు? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. మంత్రి నారా లోకేష్ వైసీపీ ఎమ్మెల్యేల హాజరుపై మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ శపథం చేసిందని.. అప్పట్లో సభకు హాజరు కాలేదని.. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి శపథం చేశారని.. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సభకు వచ్చామని చెప్పి సంతకాలు పెడుతున్న విషయాన్ని ప్రస్తావించారు. దీంతో కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు సంతకాలు పెట్టడం పై చర్చ ప్రారంభం అయింది. జగన్మోహన్ రెడ్డి మాత్రం తమకు ప్రతిపక్ష హోదా ఇచ్చేవరకు సభకు హాజరు కామంటున్నారు. ఈ నేపథ్యంలో లోకేష్ ప్రకటన పొలిటికల్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. సంఖ్యా బలంగా ప్రతిపక్ష హోదాకు ఈ సంఖ్య సరిపోదు. అయితే తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు హాజరవుతానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెప్తున్నారు. అయితే ప్రతిపక్ష హోదా అనేది తాము ఇచ్చేది కాదని సీఎం చంద్రబాబు చెబుతున్నారు. కోర్టుకు వెళ్లి తెచ్చుకోవాలని సూచిస్తున్నారు. ఇంకోవైపు వైసీపీ ఎమ్మెల్యేలు మాత్రం సభకు హాజరు కావాలని కోరుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డికి ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆయన రాజకీయ కారణాలు చెప్పి వారికి చెక్ చెపుతున్నారు. ఇటువంటి తరుణంలో ఏం చేయాలో వైసీపీ ఎమ్మెల్యేలకు పాలు పోవడం లేదు. అందుకే వారు అసెంబ్లీకి వచ్చి సంతకాలు పెట్టి వెళ్ళిపోతున్నట్లు తెలుస్తోంది.వాస్తవానికి వారంతా కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారే. 11 మంది ఎమ్మెల్యేలు ఏడుగురు కొత్తగా శాసనసభకు ఎన్నికయ్యారు. ఆపై ఆర్థికంగా అంత శ్రీమంతులు కూడా కాదు. సభలో అడుగుపెట్టి అధ్యక్షా అనాలని ప్రతి ఒక్కరికి ఉంటుంది. కానీ తమ అధినేత జగన్మోహన్ రెడ్డి మాత్రం తమను అదుపు చేస్తున్నారన్న బాధ వారిలో ఉంది. పోనీ కూటమి పార్టీలోకి జంప్ చేస్తామంటే అటు నుంచి ఆహ్వానాలు లేవు. అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు పాటిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం వారిలో ఉంది. ఇంకోవైపు జీతభత్యాలు సైతం కోల్పోతారు. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు పాటించలేక.. సభ లోపలికి వెళ్లలేక.. సంతకాలు పెట్టి వస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. వైసీపీ ఎమ్మెల్యేలు డబుల్ గేమ్ ఆడుతున్నట్లు కూడా స్పష్టం అవుతోంది. కానీ జగన్ మోహన్ రెడ్డి ఇవేవీ పట్టించుకోవడం లేదు. ఒకసారి శాసనసభ అధికారులకు కానీ.. సిబ్బందిని కానీ సంప్రదిస్తే ఎంతమంది వైసీపీ నేతలు వచ్చి సంతకం పెడుతున్నారు అన్నది తేలిపోనుంది. కానీ జగన్మోహన్ రెడ్డి అంత సాహసం చేయడం లేదు. అలాగని తమ పార్టీ ఎమ్మెల్యేలు సభకు వెళ్లి సంతకాలు పెడుతున్న విషయం ఆయనకు తెలియదు అని కూడా అనలేము.

## ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్యే

**శ్రీకాకుళం :** ఏపీలోకూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. మరో 15 ఏళ్ల పాటు కూటమి కొనసాగుతుందని అధినేతలు భావిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తుంటే అందుకు విరుద్ధంగా ఉంది. మూడు పార్టీల సమన్వయ లోపం స్పష్టమవుతోంది. ఏకంగా అసెంబ్లీ వేదికగా బిజెపి ఎమ్మెల్యే ఒకరు.. టిడిపి ఎమ్మెల్యే పై ఆవేదన వ్యక్తం చేశారు. తనపై కుట్రలు చేస్తున్నారని.. వైసీపీ నేతలతో చేతులు కలిపారని.. వ్యతిరేక మీడియాలో కథనాలు రాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి వచ్చింది. కూటమి పార్టీల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ అవుతోంది. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు.. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పై అసెంబ్లీ వేదికగా సంచలన ఆరోపణలు చేశారు.శ్రీకాకుళం జిల్లాలో పొత్తులో భాగంగా ఎచ్చెర్ల స్థానాన్ని బిజెపికి కేటాయించారు.

# సంపాదకీయం

## ప్రజాస్వామ్యం పేరు మీద అవినీతి

కట్టు బొట్టులో నేపాల్, భారత్ ఒకటేనని మన ప్రధాని అంటున్నారు. అట్లే అక్కడ ఇక్కడ పాలకుల అవినీతిలో, యువత నిరుద్యోగంలో కూడా ఒకటేనా? 187 ప్రపంచ దేశాలలో అవినీతిలో నేపాల్ 107వ స్థానంలో ఉండగా భారత్‌ది 96వ స్థానం. మానవ వనరుల అభివృద్ధిలో నేపాల్ 145వది కాగా, భారత్ 130వది. భారత్‌లో ఒక శాతం సంపన్నుల చేతిలో 40 శాతం పైగా దేశ సంపద ఉండగా, నేపాల్‌లో పది శాతం సంపన్నుల చేతిలో 40 శాతం పైగా ఆ దేశ సంపద ఉన్నది. మన దేశంలో గాని నేపాల్‌లో గాని ఆర్థికవృద్ధి జరిగింది గాని ఆర్థికాభివృద్ధిలో లేదు. అందరినీ కలుపుకొని పోయేదే ఆర్థికాభివృద్ధి. 25 శాతం యువత అటు నేపాల్‌లో ఇటు భారత్‌లో నిరుద్యోగ నిస్పృహలతో కుటుంబాలకు భారంగా మారిన వారే. చదువుకున్న యువత నిరుద్యోగం ఇంకా ఎక్కువ. నిరుద్యోగుల్లో 60 శాతం వరకు చదువుకున్నవారే. బీటెక్ లాంటి కోర్సు చేసిన వారి నిరుద్యోగిత రేటు 2025 లో 83% వరకు ఉన్నదని, ఉన్న ఉద్యోగాలు కూడా ఎప్పుడు పోతాయో అని సందేహాలు ఉన్నాయి. వారే నిరాశ నిస్పృహలతో పని పాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లే కదా.. దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతీ యువకులు నిరాశ నిస్పృహలతో నీరసించి పోతున్నారు. దీనివల్ల కుటుంబం, సమాజం, దేశం అశాంతికి గురి కాబడుతుంది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవ సాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాల కులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం, జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతో దేశం మెరిసిపోతుంది. ఎందుకంటే ఇంజనీరింగ్ పట్టభద్రులు కూడా సగానికి పైగా నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రపంచంలో అత్యంత అల్ప స్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది. మొత్తం శ్రామి కులలో కేవలం 4.69% మాత్రమే ఎంతో కొంత నైపుణ్యం కలిగి ఉన్నారు. మొత్తం శ్రామికుల విషయానికి వస్తే చైనాలో 24%, అమెరికాలో 52%, యునైటెడ్ కింగ్డమ్ 68%, జర్మనీలో 75%, జపాన్‌లో 80%, సౌత్ కొరియాలో 96% శ్రామికులు పూర్తి నైపుణ్యాలతో ఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. మన దేశం లో మాత్రమే అత్యంత తక్కువ స్థాయిలో నైపుణ్యం కలిగిన శ్రామికులు ఉన్నారు. కాబట్టి మన దేశంలో శ్రామికుల నైపుణ్య శాతం పెంచాలి. ముఖ్యంగా యువత సాంకేతిక నైపుణ్యాన్ని పెంచగలిగితే దేశా భివృద్ధి వేగంగా జరుగుతుంది. నేపాల్‌లో 2008లో రాచరిక వ్యవస్థను కూలదోసి కమ్యూనిస్టులు అని చెప్పుకునే ప్రజాస్వామ్యవాదులు నేపాల్‌లో ప్రభుత్వాన్ని స్థాపించారు. 2008 నుంచి 18 సంవత్సరాల్లో అక్కడ 15 ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఈ ప్రభుత్వాలు బహిరంగంగానే అవినీతికి బంధుప్రీతికి పాల్పడుతున్నాయని ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వాల పాలన పట్ల ప్రజలు విసిగిపోయి పాలకులను గద్దె దించేందుకు పోరాడారు. 2025లో మాజీ రాజు నేపాల్ అంతటా పర్యటించారు. ఆయన సభలకు పెద్ద ఎత్తున యువత హాజరయ్యారు. నేపాల్ రాచరిక వ్యవస్థను పారదోలి అవినీతి ప్రభుత్వాలను స్థాపించామని ప్రజల్లో ఆలోచన మొదలైంది. ముఖ్యంగా యువత నేపాల్ ప్రభుత్వాన్ని కోలదోయడంలో యువతకూ ఆ దేశ సైన్యాన్ని ఎదుర్కొన్నారు. రాజకీయ వేత్తలను తరిమికొట్టారు. వారి ఆగ్రహానికి తట్టుకోలేక ప్రధాని కేపీ శర్మ ఓలి, ఆయన మంత్రివర్గ సహచరులు నేపాల్ విడిచి పారిపోయారు. అక్కడి యువత నిరుద్యోగమే ప్రధాన కారణంగా మనకు కనబడుతుంది. ప్రపంచ బ్యాంకు ప్రకారం నేపాల్ యువతలో ఐదుగురిలో ఒకరు నిరుద్యోగులు.. పాలకులు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నిలబెట్టుకోలేక పోయారు. మనదేశంలో కూడా 2014లో మన ప్రధాని ప్రతి ఏటా రెండు కోట్ల మందికి ఉద్యోగ కల్పన చేస్తానని వాగ్దానం చేశారు. కానీ దానిని నిలబెట్టుకోలేకపోయారు. ఈ పది సంవత్సరాల కాలంలో ఆ లెక్కన 20 కోట్ల మందికి ఉపాధి అవకాశాలు కల్పించి ఉంటే మన దేశం మెరిసిపోయేది. అలా కాకుండా బిలీనీయర్ల సంఖ్య పెరిగితే దేశం మెరిసిపోతుందనుకోవడం యువతకు అర్థం కావటం లేదు. అందుకే ఇలాంటి పరిణామాలు. ఇలాగే కొనసాగితే భారత్ యువత కూడా నేపాల్ బాట పట్టక తప్పని పరిస్థితి ఎదురవుతుంది. తస్మాత్ జాగ్రత్త!

## మూలస్థానం అమ్మవారి పూజా కార్యక్రమంలో గురుసాల కిషన్!!



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**
గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం ఇనామ్ కొత్తూర్ పంచాయతీ జి.టి కండ్రిగ గ్రామంలో దేవీ నవరాత్రులు సందర్భంగా మూలస్థానం అమ్మవారి ఆలయంలో గత రాత్రి అభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బట్టే చాణిక్య ప్రతాప్, స్థానిక సర్పంచ్ కఠారి మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మునిచంద్రా రెడ్డి, వ్యాపారవేత్త తులసి రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు కోదండ రెడ్డి, బూత్ కన్వీనర్ బోడిరెడ్డి మోహన్ రెడ్డి, విశాలాంధ్ర విలేఖరి గోవిందు యాదవ్, సీనియర్ నాయకులు పుల్లూరు సుధాకర్ రెడ్డి, యువనాయకులు మురళీమోహన్ రెడ్డి, అనిల్ కుమార్, మరియు గ్రామస్తులు ధనలక్ష్మీ, నాదముని రెడ్డి.

## త్రిపురసుందరి దేవి అలంకారంలో అమ్మవారు



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్ సెప్టెంబర్ 24:**
పులిచెర్లమండలం జాంద్రపేట శ్రీమల్లేశ్వర స్వామి ఆలయంలో బుధవారం త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలోఉదయం అమ్మ వారికి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహామంగళ హారతి గావించి తీర్థప్రసాదాలు భక్తులకు అంద జేశారు. రాత్రి 7గంటలకు లలిత కుంకుమార్చన అమ్మవారికి జరిపారు. ఆలయ ప్రధాన అర్చ కులు రాజశేఖర్ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దారులుగా దేశిరెడ్డి పల్లె వాస్తవ్యులు గోటూరి అమర్నాథరెడ్డి, కుటుంబసభ్యులు పూజా కార్యక్రమాల్లో వ్యవహరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులుఅమ్మవారిని దర్శించుకున్నారు.

## ప్రమాణ స్వీకారం వస్తువుల పాల్గొన్న ఏపీఎస్ వేర్ హౌసింగ్ డైరెక్టర్ ఏఎం రంగనాథ్.



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**
ఏపీఎస్ రాజధాని అమరావతిలో ఈరోజు జరిగినటువంటి ఏపీఎస్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవానికి వీకోట నుండి నాయకులు భారీగా పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్గా అమరావతిలో గజేంద్ర ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా, వి కోట మండలంలోని ఏపీఎస్ వేర్ హౌసింగ్ డైరెక్టర్ ఏఎం రంగనాథ్, వీకోట ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ ధీరజ్, మధురం దొడ్డి డిసిసి బ్యాంక్ చైర్మన్ హరినాథ్ రెడ్డి బైరెడ్డిపల్లి మండల ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, చిత్తూరు ఎన్ఎస్ఎఫ్ పార్లమెంటరీ అధ్యక్షుడు త్యాగ రాజ్ తదితరులు ప్రమాణ స్వీకరణ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్ వేర్ హౌసింగ్ డైరెక్టర్ ఏఎం రంగనాథన్ ఏపీఎస్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, త్యాగరాజ్ మరికొంతరు దుశ్యాలవులతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## వీ.కోట దుర్గా నవరాత్రి ఉత్సవాలకు జిల్లా అధికారులకు ఆహ్వానం



**వీ.కోట చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**
వీ.కోటపట్టణం దుర్గానగర్ లో వెలిసిండు శ్రీదుర్గాదేవి 14వ సంవత్సర నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 30వతేదీ మంగళ వారం జరగబోవుఅమ్మవారి పాలకలిశాల ఊరేగింపు, పాలాభిషేక కార్యక్రమానికి చిత్తూరు జిల్లా అధికారులు అయినా కలెక్టర్, ఉప కలెక్టర్, జిల్లా ఎస్పీను వీ.కోట దుర్గామాత ఆలయ ధర్మకర్త డాక్టర్ ఎస్ ఆర్ దామోదర్ రెడ్డి, సెక్రెటరీ వై జగన్మోహన్ రెడ్డి, ఆలయ పాలక మండలి బుధవారం రోజు చిత్తూరుకు వెళ్లి వారిని ఆలయ మర్యాదలతో కలిసి ఆహ్వానించడం అయినది. ఆహ్వానం సందర్భంగా ఆలయ కమిటీతో పాటు చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు (వాసు) తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ రాహుల్ జన్మదిన వేడుకలు

ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:



ప్రభుత్వవిప్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు డాక్టర్ రాహుల్ జన్మదిన వేడుకలు పుల్లూరు క్రాస్ రోడ్‌లో ఎస్ఆర్ పురం మండల బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పుల్లూరు క్రాస్ రోడ్‌లో డాక్టర్ రాహుల్ జన్మదిన సందర్భంగా ఎస్ ఆర్ పురం మండల బీసీ సెల్ అధ్యక్షుడు సింగల్ విండో డైరెక్టర్ హేమాద్రి యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు, మాధవ నాయుడు, జనార్దన్ నాయుడు, గల్లరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంధం అలంకారంలో విరూపాక్షమ్మ అమ్మవారు



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**
పులిచెర్ల మండలం కల్లూరు విరుపాక్షమ్మ ఆలయంలో బుధవారం అమ్మవారు గంధం అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయంలో అమ్మవారికి అర్చనలు, పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మంజునాథ దీక్షితులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉభయదారులుగా శివ శక్తి డైరీ మేనేజర్ పురుషోత్తం రెడ్డి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.ద పౌష్టికాహారంతో కూడిన పోషకాహారం తీసుకుంటే ఎటువంటి రోగాలు దరిచెరువు

## పులిచెర్లలో 8వ రాష్ట్రీయ పోషణ మహోత్సవం.



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**
ప్రతిగర్భిణీలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని పొందుతూ ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని ఐసిడిఎస్ సిడిపిఓ వాణిశ్రీ దేవి అన్నారు. పులిచెర్ల మండలం పులిచెర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పులిచెర్ల పిహెచ్‌సిలో ఎనిమిదవ రాష్ట్రయ పోషక మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ మాట్లాడుతూ... పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచెరవని, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పిల్ల లేదు కదా శారీరక మానసిక వికాసం కోసం అంగన్వాడీ కేంద్రంలో చేర్చాలన్నారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శిశువులు జననం కోసం గర్భవతులు ప్రతిరోజు మంచి పౌష్టికారం తీసుకోవాలన్నారు. పౌష్టికాహారాన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల రక్తహీనత పౌష్టికాహారం లోపాన్ని నివారించవచ్చునని అన్నారు. వ్యాధులకు దూరంగా ఉంచవచ్చని అన్నారు. గర్భవతులు, బాలింతలకు పౌష్టికారంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేంద్రనాథ్ రెడ్డి, సర్పంచ్ రాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు మొబినా, సుజాత, సరళ, పార్వతి,మాధవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**
అన్నమయ్యజిల్లా పీలేరు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కిషోర్‌నాయుడు జనసేనపార్టీ పీలేరుమండల అధ్యక్షుడు మోహన్ కృష్ణలు దొడ్డిపల్లి పంచాయతీలో కొత్త డిజిటల్ రేషన్ కార్డులపంపిణీ కార్యక్రమంలో జరిగింది. లబ్ధిదారులకి డిజిటల్ రేషన్ కార్డు యొక్క ప్రాముఖ్యతని తెలియజేయడం జరిగింది.

## డాక్టర్ వి ఎం రాహుల్ జన్మదిన వేడుకలు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**
వెదురుకుప్పంమండలం పాతగుంట పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వ విప్ జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ ముద్దుల తనయుడు డాక్టర్ వి.ఎం రాహుల్ బర్త్ డే కార్యక్రమాన్ని జిల్లా యువత వైస్ ప్రెసిడెంట్ చంద్రబాబు రెడ్డి, యువనాయకులు లోకనాథరెడ్డి, ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి కేక్ కట్ చేయడం జరిగింది. ఇలాంటి పుట్టినరోజు పండుగలను మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని మనసారా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ఆనందంతో కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాదముని నాయుడు, జన రల్ సెక్రటరీ అమర్నాథరెడ్డి, తిరుపాల్ రెడ్డి,వినాయక రెడ్డి, శివ, తిమ్మరాజులు, దేవేందర్ రెడ్డి, నాగయ్య, గురుమూర్తి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసుదేవ నాయుడుని సన్మానించిన చింతా రాజేంద్ర



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 24:**
శ్రీకాళహస్తి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా నియమితులైన చింతా రాజేంద్ర చిత్తూరు వైసిపి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు బుధవారం ఘనంగా సన్మానించారు.తనకు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా రావడానికి కృషి చేసిన ఉన్నం వాసుదేవ నాయుడు నీ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుమ్మూరు సురేష్, గంధం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143